క్లుప్తంగా

అప్పాపూర్‌లో వైద్యశిబిరం



మన్ననూర్: నల్లమల అటవీ లోతట్టు ప్రాంతంలోని అప్పాపూర్‌లో జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ సూచనల మేరకు ఐటీడీఏ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటూ సమీప చెంచుపెంటల నుంచి తరలివచ్చిన చెంచులు, చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులతో పాటూ చర్మవ్యాధులు, జ్వరం, దగ్గు, మలేరియా, టైఫాడ్ తదితర వ్యాధులకు గానూ సుమారు 78 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, టానికులు అందజేశారు. శిబిరానికి వచ్చిన వారందిరికీ భోజనాలు ఏర్పాటు చేయించారు. చిన్నారులకు బిస్కెట్లు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ మలేరియా అధికారి అశోక్‌ప్రసాద్, వైద్యాధికారులు గౌతం, ప్రశాంతి, దిపక్‌రాయ్, సూపర్‌వైజర్ భాగ్యమ్మ, ఎల్‌టీ హరిలాల్, సేవ్యా, రాజేష్, సరోజ, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి



అచ్చంపేట రూరల్: తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రకటించిన రూ.10 లక్షలను పూర్తిస్థాయిలో అందించాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలోని ఏఓ కృష్ణయ్యకు వినతి అందజేశారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వం ఉద్యమ కారులను, అమరుల కుటుంబాలను విస్మరించిందన్నారు. పార్టీ ప్రచారం కోసం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ చందులాల్ చౌహన్, శివచంద్ర, శరత్ రాథోడ్, అఖిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాళీ స్థలాల పరిశీలన



నాగర్‌కర్నూల్ రూరల్: మండల పరిధిలోని కుమ్మెర గ్రామ పరిసరాల్లో నిర్మాణంలోని పాలమూరు– రంగారెడ్డి రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ఖాళీగా ఉన్న స్థలాలను అధికారులు శనివారం పరిశీలించారు. ఆ ఖాళీ స్థలాల్లో సంపద వనాలు(పండ్ల మొక్కలు) నాటేందుకు ఈ స్థలాలను కేటాయించినట్లు చెప్పారు. ప్రధానంగా పాలమూరు– రంగారెడ్డి రిజర్వాయర్‌లో మిగిలిన ఈ ఖాళీ స్థలాలను ఉపయోగంలోకి తీసుకొచ్చేందుకు పండ్ల మొక్కలను నాటాలని పరిశీలించినట్లు చెప్పారు. డీఆర్‌డీఓ అధికారి నర్సింగరావు, ఇరిగేషన్ ఈఈ, డీఈ పార్థసారథి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరుతున్నట్లు వీఓఏలు వెల్లడి

లింగాల: తమ సమస్యల పరిష్కారం కోరుతూ 44 రోజులుగా వీఓఏలు నిర్వహించిన నిరవధిక సమ్మె ఎట్టకేలకు విరమించారు. ఈ మేరకు శనివారం మండల మహిళా సమాఖ్య ఏపీఎంకు విధులో చేరుతున్నట్లు వీఓఏలు వినతి అందజేశారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సమ్మెను విరమించి విధుల్లో చేరేందుకు నిర్ణయించినట్లు వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు సరస్వతి తెలియజేశారు.

క్రీడాకారులకు అండగా ఉంటా..

కల్వకుర్తి రూరల్: క్రీడలకు, క్రీడాకారులకు ఐక్యతా ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగసానిపల్లిలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందించారు. క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. అనంతరం మండలంలోని తుర్కలపల్లిలో పర్యటించారు. బాలయ్య, విజయేందర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
పట్టణంలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన అరుణ్‌చారీ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్టుకు రూ.50,116 అందజేశారు. రెండో బహుమతి రూ.25,000, షీల్డ్‌లను అందజేశారు.



రైతును రాజును చేయాలన్నదే లక్ష్యం

నాగర్‌కర్నూల్ రూరల్: రాష్ట్ర ఆవిర్భావం తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతును రాజును చేయాలనే గొప్ప లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే సీఎం కేసీఆర్ అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేశారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లవెల్లిలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రైతుదినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. నేడు నీళ్లకు గోస లేదని, తాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీరు వస్తుందన్నారు. పీఏసీఎస్, ఐకేపీ సెంటర్లు పెట్టి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్ తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. ప్రతి కులాన్ని ఆదుకోవడానికి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, మన బిడ్డలు గొప్పగా బతికేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అచ్చంపేట రూరల్: రాష్ట్రంలో రైతులు తలెత్తుకుని బ్రతికేలా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం మండలంలోని పల్కపల్లి రైతువేదిక వద్ద రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ప్రవేశపెట్టని రైతు సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. చివరి శ్వాస వరకు రైతుల కోసం పాటుపడతానని, త్వరలోనే ప్రాజెక్టు పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. వివిధ శాఖల అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తాడూరు రైతువేదిక వద్ద

వ్యవసాయం పండగ

బిజినేపల్లి: ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం దండుగ అన్న నోళ్లకు, నేడు అదే కంటికి వ్యవసాయం పండుగలా మారిందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. నాడు రైతులకు కరెంటు కోతలు ఉంటే నేడు 24 గంటల ఉచిత కరెంటును ప్రభుత్వం ఇచ్చిందన్నారు.

తాడూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని రైతువేదికల్లో ఘనంగా తెలంగాణ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడారు. రైతులకు ఎంతగానో ఉపయోగపడేలా రైతువేదికల్లో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై ర్యాలీ నిర్వహించి తెలంగాణ రైతాంగ పండుగ వాతావరణం కనిపించిందన్నారు. కార్యక్రమంలో నిరంజన్, అశోక్, యాదమ్మ, శ్రీదేవి, రాజేందర్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కల్వకుర్తి రూరల్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతాకుమారి అన్నారు. శనివారం మండలంలోని మార్చాలలో రైతు వేదికలో అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. రైతుబంధు, రైతుబీమా రైతుల మేలుకోసమేనని అన్నారు.

సంక్షేమానికి పెద్దపీట

ఊర్కొండ: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని కేసీఆర్ అనేక పథకాలు తీసుకొచ్చారని జెడ్పీ చైర్‌పర్సన్ బి. శాంతకుమారి రవీందర్ అన్నారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని రేవల్లి రైతు వేదికలో



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాతనే రైతుల ఆకలిచావులు, ఆత్మహత్యలు లేకుండా పోయాయన్నారు. సుధాకర్, సునీత పాల్గొన్నారు.

కొల్లాపూర్: రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కొల్లాపూర్‌లోని రైతువేదిక వద్ద సంబరాలు నిర్వహించారు. రైతులు ఎద్దులబండ్లపై రైతువేదిక వద్దకు వచ్చారు. రైతులను ఉద్దేశించి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సింగిల్‌విండో అధ్యక్షుడు పెబ్బేటి కృష్ణయ్య మాట్లాడారు. అనంతరం రైతులు సహపంక్తి భోజనాలు చేశారు. ఏఓ నాగరాజు, ఏఈఓ శ్రీకాంత్, జాఫర్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రైతు వేదికల్లో తెలంగాణ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైతు బంధు కోఆర్డినేటర్ కట్టా గోపాల్‌రెడ్డి, భూపాల్‌రావు, మంజుల, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మన్ననూర్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న వ్యవసాయ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నేనావత్ శ్రీరాం అన్నారు. శనివారం రైతువేదిక ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు రైతులతో సమావేశం నిర్వహించారు. రైతు దినోత్సవ వేడుక నిర్వహణ తీరును అమ్రాబాద్ తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీఓ రామ్మోహన్ పరిశీలించారు. పుల్లయ్య యాదవ్, కాశమ్మ, పద్మ భీముడు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: రాష్ట్రం ఏర్పడిన తరువాత వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు అభివృద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. ఎంపీపీ కొమ్ము మధు, చెన్న జమ్ములు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగరాజు, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ అన్నారు. రైతు వేదికలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కృష్ణయ్య, ఏఓ రమేష్‌నాయక్, ముజీద్, రేణుక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట మండలం పల్కపల్లిలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బాలరాజు

కల్వకుర్తి రూరల్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని ఎల్లికల్‌లో రైతులు శనివారం సంబరాలు జరుపుకొన్నారు. మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.

వెల్దండ: మండలంలోని 9 క్లస్టర్‌లోని రైతువేదికల్లో శనివారం వారోత్సవాలతో భాగంగా ఘనంగా రైతు దినోత్సవం నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రైతులందరికీ సహపంక్తి భోజనాలు చేశారు. శాంతి, రేవతి, వెంకటేశ్వర్లు, జయమ్మ తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లో రైతులు అభివృద్ధి

చారకొండ: రాష్ట్రంలో 9 సంవత్సరాలుగా రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని, ఆ ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని గ్రామాల రైతువేదికల్లో రైతుబంధు అధ్యక్షుల ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు.

అమ్రాబాద్: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో శనివారం రైతువేదికల్లో రైతు దినోత్సవం నిర్వహించారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రైతు దినోత్సవ వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు వ్యవసాయ విస్తరణాధికారులు ఘనంగా నిర్వహించారు.

లింగాల: దశాబ్ది ఉత్సవాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.



కల్వకుర్తిలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ శాంతాకుమారి, పక్కన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



గడ్డంపల్లిలో మాట్లాడుతున్న కొమ్ము మధు



లింగాలలో..



కోడేరులో మాట్లాడుతున్న రఘువర్ధన్‌రెడ్డి



చారకొండలో మాట్లాడుతున్న జెడ్పీ వైస్‌చైర్మన్



కొల్లాపూర్‌లో ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, అధికారులు



పెద్దకొత్తపల్లిలో మాట్లాడుతున్న నాగరాజు

కార్యకర్తలకు అండగా ఉంటాం..

తాడూరు: కార్యకర్తలే పార్టీకి ప్రాణం అని, వారిని కాపాడుకుంటామని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చర్ల ఇటిక్యాలకు చెందిన గంగారం బాబుగౌడ్ కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొన్ని నెలల కిందట ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాబుగౌడ్ కుటుంబానికి అండగా నిలిచి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. పార్టీల మనుగడ కార్యకర్తల మీద ఆధారపడి ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు మిగతా ఏ పార్టీలకు లేని విధంగా బీమా సౌకర్యం కల్పించారన్నారు. తిరుపతిరెడ్డి, అచ్యుతారెడ్డి, రమణ, కుర్మా నాయక్ తదితరులు ఉన్నారు.

‘అధికారంలోకి వచ్చేది బీజేపీనే’..



ప్రజలతో మాట్లాడుతున్న దేవని సతీష్‌మాదిగ

అమ్రాబాద్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని బీజేపీ పాలనలోనే అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతాయని సీనియర్ నాయకులు దేవనిసతీష్‌మాదిగ అన్నారు. గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లిలో తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నాడని వివరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మీద విసుగు చెందిన ప్రజలందరూ ఏకంకావాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఒడిశా రైలు ప్రమాద మృతులకు అంబేద్కర్ విగ్రహం ఎదుట నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. నాగరాజు, గోలి రాజు, మల్లేష్, నీలం రవి, మహేష్ యాదవ్, రాము ఉన్నారు.

నేడు ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఆందోళన

కల్వకుర్తి రూరల్: ప్రజల ప్రాణాలు పోతున్నా ఎమ్మెల్యేకు ఏమాత్రం పట్టడం లేదని, ప్రజల ప్రాణాలను రక్షించడానికి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనే డిమాండ్‌తో ఆదివారం ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ చెప్పారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆందోళనకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు హాజరవుతున్నారని చెప్పారు. రాఘవేందర్‌గౌడ్, అభిలాష్‌రెడ్డి, బాబిదేవ్, శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యువత రక్తదానం చేయాలి

నాగర్‌కర్నూల్ క్రైం: యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలు నిలుస్తాయని రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ సైన్ కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 32 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని, వీరిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు రావాలని, జిల్లాలో రక్తం కొరత లేకుండా చూడాలని ఆయన కోరారు. షాజహాన్ సుల్తానా, షేక్ ఖాజాబీ, శ్రీధర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పీపుల్స్‌మార్చ్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

మన్ననూర్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సీఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మద్దతు తెలుపుతూ అచ్చంపేటలో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించే సభకు మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

చారకొండ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర 77వ రోజు శనివారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రం చేరుకుంది. అచ్చంపేట్‌లో నిర్వహించే భారీ బహిరంగసభకు చారకొండ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. వెంకట్ గౌడ్, బాల్‌రాం గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు యువకులు ఉన్నారు.



చారకొండ నుంచి బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

బాధిత కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్

వెల్దండ: మండల పరిధిలోని పెద్దాపూర్‌కి చెందిన వరికుప్పల వినోదకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరు చేసిన రూ.36 వేల చెక్కును శనివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లో ఆయన నివాసంలో అందజేశారు.

బీమా చెక్కు పంపిణీ

కొల్లాపూర్: పట్టణానికి చెందిన కర్నె నర్సింహ కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అందజేశారు. నర్సింహ కొంతకాలం కిందట ప్రమాదవశాత్తు మృతిచెందాడు. ఆయనకు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో బీమా సొమ్ము కోసం దరఖాస్తు చేసుకోవడంతో, రూ.2 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. ఆ చెక్కును మృతుని భార్య గోవిందమ్మకు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ

వెల్దండ: మండల పరిధిలోని కొట్రకి చెందిన సర్పంచ్ వెంకటేశ్వర్ తండ్రి జంగారావు(93) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. దీంతో సర్పంచ్ కుటుంబాన్ని ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, ఎంపీపీ మనోహర వేర్వేరుగా పరామర్శించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు.

సీసీరోడ్ల పనులు ప్రారంభం

అమ్రాబాద్: పదర మండలంలోని ఉడిమిళ్లలో శనివారం రూ.90 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను జెడ్పీటీసీ రాంబాబునాయక్, సర్పంచ్ శారద ప్రారంభించారు.

అన్ని పార్టీలు బీసీలకు న్యాయం చేయాలి

కల్వకుర్తి రూరల్: రాబోయే రోజుల్లో జరిగే శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీల ఎజెండాతో ముందుకు రావడం మాత్రమే కాదని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఓ బీసీ మేలుకో రాజ్యాన్ని ఏలుకో అనే నినాదంతో జూలై 2 నుంచి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. శివప్రసాద్, శ్రీను, విష్ణు, రమేష్, సాయిబాబు పాల్గొన్నారు.



బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి



అప్పాయపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆయా గ్రామాల్లో శనివారం ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు బడిఈడు పిల్లలు ఉన్న ఇళ్ల వద్దకు చేరుకుని పిల్లల నమోదుకు జాబితాను తయారు చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, నోట్ పుస్తకాలు, వివిధ సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ బడిలో విద్యనభ్యసించేలా చూడాలన్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, సాయిప్రభ, మల్లిఖార్జున్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాల, అంబట్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12న పాఠశాలల పునః ప్రారంభం అవుతాయని, బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్‌పాష పిల్లల తల్లిదండ్రులను కోరారు.



తుమ్మలసూగూరులో ర్యాలీ

కోడేరు: బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల హెచ్‌ఎం కృష్ణయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట కార్యక్రమంలో బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

నాటిన మొక్కలను రక్షించుకోవాలి

వెల్దండ: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై ఉన్న మొక్కలను శనివారం పరిశీలించారు. మండలంలోని కొట్ర, వెల్దండ, పెద్దాపూర్, రాఘయపల్లి గ్రామాల్లో జాతీయ రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలకు పాదులు చేసి ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలన్నారు. ఈ నెల 6న సీఎం కేసీఆర్ నాగర్‌కర్నూల్ నుంచి తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గంలో వెళ్లే అవకాశం ఉండటంతో మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటించాలన్నారు. రాజ్‌కుమార్, లింగస్వామి, కార్యదర్శి ఫయాజ్, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

స్వీపర్లను నియమించాలి

ఉప్పునుంతల: ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లు, స్కావెంజర్లను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాలల్లో శుభ్రం చేసే పనులను గ్రామపంచాయతీలకు అప్పగిస్తే సరిపడ సిబ్బంది లేక పరిశుభ్రత పనులు సరిగా ఉండటం లేదని పేర్కొన్నారు.